భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

4, నవంబర్ 2025, మంగళవారం | భారత్ సమాచార్

# పెండింగ్ డీఆర్‌సీ విడుదల చేయాలని డిమాండ్




**భారత్ సమాచార్.నెట్, మెదక్**: పెండింగ్‌లో ఉన్న డీఆర్‌సీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ బకాయిలను చెల్లించి, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 7న ‘చలో హైదరాబాద్’ ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా తూప్రాన్ మండల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. విద్యాసాగర్ తదితరులు గోడ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని వారు కోరారు.

## మరిన్ని కథనాలు

తూప్రాన్ కోర్టు మరమ్మతులకు రూ.15 లక్షల హామీ